

ప్రజా న్యూస్
నెట్ వర్క్ దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 164,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శుక్రవారం , తేదీ : 16-10-2026

44ఏళ్ల తర్వాత మహిళల హాకీలో స్వర్ణం సాధించటం చారిత్రాత్మకం'- భారత క్రీడా బృందంతో మోదీ భేటీ



- హాకీలో పురుష, మహిళల జట్లు రెండూ బంగారు పతకాలు సాధించటంపై మోదీ హర్షం వ్యక్తంచేశారు.
- జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడలు దేశానికి అనేక విధాలుగా చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు.

ఢిల్లి : హాకీలో పురుష, మహిళల జట్లు రెండూ బంగారు పతకాలు సాధించటంపై ప్రధానమంత్రి

లక్ష్యం నెరవేరింది నక్సలిజం ముగిసింది

కేంద్ర హోంమంత్రి అమిత్ షా

- ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలో కలిసిన వాళ్లు తమ జీవితాన్ని పునర్నిర్మించుకోవాలని అమిత్ షా చెప్పారు.
- ఒకప్పుడు తుపాకీ మోతలు, బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన బస్తర్ ప్రాంతంలో శాంతి పవనాలు వీచాయని చెప్పారు.



ఢిల్లి : నక్సలిజం బస్తర్ ప్రాంతంలో పూర్తిగా అంతరించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ప్రధాని మోదీ 2026 మార్చి 31 గడువును విధించారని, భద్రతా బలగాల కృషితో ఆ లక్ష్యం నెరవేరిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనకు 25 సంవత్సరాలు మిగతా..2లో

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్..

మహిళల భాగస్వామ్యం కీలకం

- విజయవాడ పున్నమిఘాట్‌లో జాతీయ సరస్ మేళాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు.
- ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. విజయవాడకు రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని..
- కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునే అవకాశం లభించిందన్నారు.



విజయవాడ, అక్టోబర్ 15: పున్నమిఘాట్‌లో జాతీయ సరస్ మేళాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. విజయవాడకు రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని.. కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునే అవకాశం లభించిందన్నారు. దుర్గాదేవి ఉత్సవాల నేపథ్యంలో పున్నమిఘాట్‌లో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో భాగంగా 'లఖ్‌పతి దీదీ' మేళాను నిర్వహించడం ఒక విశేషమైన కలయికగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి అంటే గ్రామాల వికాసమని చెప్పుకొచ్చారు. మహిళల స్టాళ్లను సందర్శించే అవకాశం దక్కిందని.. వారి ఉత్సాహం, వారి ముఖాల్లోని చిరునవ్వు చూస్తుంటే మహిళలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని స్పష్టమవుతోందన్నారు. ఒకప్పుడు మహిళలు వెనుకబడి ఉండేవారని.. కేవలం కుటుంబ సంరక్షణకే పరిమితమై, ఆర్థికంగా చిన్న చిన్న అవసరాల కోసం కూడా ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ నేడు మహిళలు సంపూర్ణంగా మిగతా..2లో

కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు.. పచ్చి దోపిడీ



- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి మండిపడ్డారు.
- గురువారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ..
- కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. పచ్చి దోపిడీ, లూటీ పాలన అంటూ అభివర్ణించారు.

హైదరాబాద్, అక్టోబర్15: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి మండిపడ్డారు. గురువారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. పచ్చి దోపిడీ, లూటీ పాలన అంటూ అభివర్ణించారు. అనుచరులు, ఆప్తులకు ప్రయోజనం చేకూర్చేందుకు నిబంధనల ఉల్లంఘనలు అని విమర్శించారు. అర్హతలు లేని వారికి కమీషన్ల కోసం పనులు కట్టబెడుతున్నారని ఆరోపించారు.

సీఎం రేవంత్ ఆదేశాల అమలు..

విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్

- విద్యుత్ కోతలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి
- యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్ బి.సురేశ్ సస్పెన్షన్
- విధుల్లో నిర్లక్ష్యమే చర్యలకు కారణమని టీజీ జెన్‌కో ఉత్తర్వులు
- విద్యుదుత్పత్తి పెంపు పనుల్లో పర్యవేక్షణ లోపాలున్నట్లు ఆరోపణ
- ఉన్నతాధికారులపైనా చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక



హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్‌ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాఖపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. బుధవారం సాయంత్రం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ, మహానది బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు సరఫరా ఉన్నప్పటికీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, టీజీ జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్‌పైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి మిగతా..2లో

సీఎంవోలో 15 శాతం కమీషన్ దండా

రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- ప్రాజెక్టుల్లో సీఎంవో 15 శాతం కమీషన్ డిమాండ్ చేస్తోందని విమర్శ
- ఓ నిర్మాణ సంస్థ ఎండీ రాసిన లేఖను విడుదల చేసిన కేటీఆర్
- ప్రజా సంక్షేమాన్ని వదిలి కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారని ఫైర్



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టులో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఏకంగా 15 శాతం కమీషన్ డిమాండ్ చేస్తోందని, ఇది అవినీతి పరాకాష్ఠ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కేవలం సొంత ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా పనిచేస్తోందని ధ్వజమెత్తారు. తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, ఆర్‌వీఎం కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఎండీ 2026 అక్టోబర్ 13న రాసినట్లు చెబుతున్న ఒక లేఖను కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) రేడియల్ రోడ్-2 టెండర్ల ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. సుశీ ఇన్‌ఫ్రా వంటి అర్హత కలిగిన సంస్థలను ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా మిగతా..2లో

నిషేధిత భూముల వ్యవహారాన్నీ ప్రస్తావించిన హరీశ్ రావు



బొగ్గు నిల్వలు, సమీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ

ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ

అధికారులపై నెపం నెడుతున్నారని సీఎం తీరుపై విమర్శ

ప్రజలు, అధికారులు సీఎం పదవికి ముప్పుగా మారొచ్చని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ దుమారం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రజలు కలిసి మీ ఉద్యోగం ఊడగొట్టకుండా చూసుకోవాలంటూ సీఎం రేవంత్‌ను హెచ్చరించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలకు, విద్యుత్ సంక్షోభానికి మిగతా..2లో

తిరుమలలో స్వల్పంగా పెరిగిన భక్తుల రద్దీ



సర్వదర్శనానికి 27 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు

టోకెన్లు లేనివారికి దర్శనానికి 8 గంటల సమయం

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న 84 వేల మందికి పైగా భక్తులు

నిన్న ఒక్కరోజే రూ.3.33 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం

తిరుపతి : తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ స్వల్పంగా పెరిగింది. గురువారం ఉదయం నాటికి, సర్వదర్శనం కోసం భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 27 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్నారు. ట్రైమ్‌స్లాట్ టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనం లభించడానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం మిగతా..2లో

ఏపీలో రాబోయే 3 గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు..




- ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ పిడుగుపాటు హెచ్చరికలు జారీ చేసింది.
- రాబోయే 3 గంటల్లో పలు జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని..
- ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

అమరావతి, అక్టోబర్ 15: రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ పిడుగుపాటు హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే 3 గంటల్లో పలు జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని చిత్తూరు, పుత్తూరు, సత్యవేడు,

రాష్ట్రపతి ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు ఒక సందేశం

- కృష్ణా తీరాన సరస్ మేళా నిర్వహణ ఏపీకి మరింత శోభ తెచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు.
- ఇది నారీ శక్తి, నవభారత్ శక్తి, వికసిత్ భారత్‌కు పునాదని చెప్పారు.



అమరావతి: మహిళా శక్తిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటేనే వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలోని కృష్ణా తీరాన జాతీయ సరస్ మేళాను రాష్ట్రపతి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ పొల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తల్లిని, చెల్లిని, అక్కను, భార్యను ప్రోత్సహించాలని వారి ఆలోచనలకు విలువ ఇవ్వాలని కలలు నిజం చేసేందుకు సహకరించాలని సూచించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు ఒక సందేశమని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళలకు సంకల్పం ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహిస్తారని ముర్ము నిరూపించారని కొనియాడారు. మారుమూల ప్రాంతంలో పుట్టి ప్రజాసేవలో ఒక్కో మెట్టు ఎక్కారని జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా ధైర్యాన్ని కోల్పోలేదని అన్నారు. మిగతా..2లో

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా..

ఇదే మా విధానం

- విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు
- గ్రామీణ మహిళల ఉత్పత్తుల కోసం 'స్వయం ఏపీ' బ్రాండ్ ఆవిష్కరణ
- మహిళలను సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు
- రాబోయే ఐదేళ్లలో మరో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తల తయారీకి ప్రణాళిక
- ప్రతి గ్రామాన్ని ఉపాధి కేంద్రంగా మార్చడమే ధ్యేయమని స్పష్టీకరణ



అమరావతి : మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, సంపద సృష్టికర్తలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

ఏపీలో రాబోయే 3 గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు..

శ్రీసిటీ, తడ పరిసర ప్రాంతాలలో పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దానితో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. గుంటూరు, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నంద్యాల, శ్రీసత్యసాయి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు చెదురుమదురుగా కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రజలు, సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేసింది.

తిరుమలలో స్వల్పంగా పెరిగిన భక్తుల రద్దీ

కలగకుండా నిరంతరాయంగా అన్నప్రసాదం, పాలు, తాగునీరు పంపిణీ చేస్తున్నారు. అదేవిధంగా, లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాల వద్ద తోపులాటలు జరగకుండా భద్రతా సిబ్బందిని నియమించి, రద్దీని క్రమబద్ధీకరిస్తున్నారు. మరోవైపు, బుధవారం రోజున మొత్తం 84,289 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 31,474 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. హుండీ ద్వారా స్వామివారికి రూ.3.33 కోట్ల ఆదాయం లభించినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

44ఏళ్ల తర్వాత మహిళల హాకీలో స్వర్ణం సాధించటం చారిత్రాత్మకం'- భారత క్రీడా బృందంతో మోదీ భేటీ

నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ముఖ్యంగా మహిళల హాకీ జట్టు ఏకంగా 44ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణం సాధించటం చారిత్రాత్మకమని అన్నారు. జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో పాల్గొన్న భారత క్రీడాబృందంతో సమావేశమైన ప్రధాని మోదీ, ఈ క్రీడలు దేశానికి అనేక విధాలుగా చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. వివిధ క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో ఏషియన్ గేమ్స్ పతక విజేతలను కలిసి అభినందించారు. ఈ సమావేశంలో స్వర్ణ పతకాలు సాధించిన పురుషుల, మహిళల క్రికెట్ జట్లతో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. 17 ఏళ్ల సంచలన ఆర్చర్ కుంకుమ్ మోహోద్ ప్రధానికి ఒక విల్లును బహుమతిగా ఇవ్వగా, మిగిలిన క్రీడాకారులు సంతకాలు చేసిన జెర్సీలను మెమొరాబిలియాగా అందించారు.

విద్యుత్ కోతలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి

నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పంట చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రానున్న 20 రోజులు పంటలకు కీలకమని, విద్యుత్ కొరత కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అన్నారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సరఫరా పెంచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరా పరిస్థితులపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్లక్ష్యాన్ని సహించబోనని, ప్రజలకు తాను జవాబుదారీగా ఉన్నానని స్పష్టం చేశారు.

సీఎంవోలో 15 శాతం కమీషన్ దందా
రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

ప్రకటించి, ప్రభుత్వ పెద్దలకు అనుకూలమైన సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముడుపులు చెల్లించిన తర్వాతే బిల్లులు విడుదల చేస్తున్నారని, ఈ కమీషన్ల దందా వల్లే అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కేవలం వ్యక్తిగత లాభం, దోపిడీపైనే దృష్టి సారించిందని మండిపడ్డారు.

కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు..
పచ్చి దోపిడీ: కల్వకుంట్ల కవిత

ప్రజలకు, వ్యాపారులకు రక్షణ కల్పించాల్సిన ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఆగడాలు ఏమిటని ప్రభుత్వాన్ని ఆమె సూటిగా ప్రశ్నించారు. కమీషన్ల కోసం బెదిరింపులకు పాల్పడేవారిని వదిలిపెట్టబోమని కవిత హెచ్చరించారు. తెలంగాణలోనూ మహిళా రైతుల సాధికారత చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రైతులకు, రైతు కూలీలకు చట్టపరమైన గుర్తింపు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహిళా రైతులకు ప్రభుత్వ పథకాలు, సామాజిక భద్రత తదితర ప్రయోజనాలు అందించాలని రేవంత్ ప్రభుత్వానికి టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు.

నిషేధిత భూముల వ్యవహారాన్నీ ప్రస్తావించిన హరీశ్ రావు

ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్ రావు విమర్శించారు. కనీసం బొగ్గు నిల్వలు సిద్ధం చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు కోతలు మొదలయ్యాక అధికారులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరించడం సరికాదని వ్యాఖ్యానించారు. నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ ప్రభుత్వం తప్పును అధికారులపైకి నెట్టిందని హరీశ్ రావు ఆరోపించారు. ఇప్పుడు విద్యుత్ సంక్షోభం విషయంలోనూ అదే పద్ధతిని అనుసరిస్తోందని విమర్శించారు. ఎల్‌నినోను కొవిడ్ లాంటి విపత్తుతో సీఎం పోల్చడంపైనా హరీశ్ రావు స్పందించారు. వీటన్నింటికంటే మీ పాలనే పెద్ద విపత్తు అని ఎందుకు గుర్తించడం లేదంటూ ప్రశ్నించారు. అధికారుల ఉద్యోగాలు తీసేస్తామని హెచ్చరించే ముందు ప్రభుత్వం తన వైఫల్యాలను గుర్తించాలని హితవు పలికారు.

గులాబీ రేకులతో దేశంలో మొట్టమొదటి 'రోజ్ వైన్' తయారీ- విమర్శలు, అవమానాలు ఎదురొడ్డి నిలిచిన తల్లీకూతుళ్లు

సవాళ్లు, విమర్శలు అన్నింటినీ తట్టుకుని పుణెకు చెందిన తల్లీకూతుళ్లు వ్యాపారంలో అదరగొట్టారు.

గులాబీ రేకులతో రోజ్ వైన్‌ను తయారుచేసి ప్రశంసలు అందుకున్నారు.

ప్రస్తుత కాలంలో పురుషుల కంటే మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదు. అంతరిక్ష రంగం నుంచి శాస్త్ర సాంకేతిక రంగం వరకు అన్నింట్లోనూ మగవాళ్లతో మహిళలు పోటీ పడుతున్నారు. అయితే మహారాష్ట్రలోని పుణెకు చెందిన తల్లీకూతుళ్లు ఇదే విషయాన్ని రుజువు చేసి చూపించారు. దేశంలో మొట్టమొదటి 'రోజ్ వైన్' (గులాబీ రేకులతో చేసిన వైన్) తయారుచేసి రికార్డు సృష్టించారు. అయితే ఈ విజయం వారికి అంత ఈజీగా రాలేదు. అందుకోసం ఏకంగా 12 ఏళ్ల పాటు శ్రమించారు. ఈ క్రమంలో తల్లీకూతుళ్ల విజయగాథపై 'ఈటీవీ భారత్' స్పెషల్ స్టోరీలో తెలుసుకుందాం పదండి.

300 బాటిల్స్ తయారీ

సాధారణంగా గులాబీ రేకులతో రోజ్ వాటర్, రోజ్ సిరప్ వంటి ఉత్పత్తులను తయారుచేస్తుంటారు. అయితే పుణెలోని కోత్రూడ్‌కు చెందిన జయశ్రీ యాదవ్, ఆమె కుమార్తె కశ్మీరా యాదవ్ మాత్రం గులాబీలతో వైన్ తయారు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కలను నిజం చేసేందుకు సామాజిక వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. దాదాపుగా 12 ఏళ్ల పాటు పరిశోధనలు చేశారు. ఆ సమయంలో తీవ్ర కష్టాలు, విమర్శలు, అవమానాలు పడ్డారు. ఆఖరికి గులాబీ రేకుల నుంచి వైన్‌ను విజయవంతంగా తయారు చేశారు. ఆ ప్రొడక్ట్‌కు ప్రభుత్వం నుంచి పేటెంట్ కూడా లభించింది. వీరి రోజ్ వైన్ బ్రాండ్ పేరు 'రోజ్‌లైన్'.

2008లోనే రోజ్ వైన్ గురించి ఆలోచన వచ్చింది : జయశ్రీ యాదవ్

తాను గత 26 ఏళ్లగా వ్యాపార రంగంలో ఉన్నానని జయశ్రీ యాదవ్ తెలిపారు. తన ప్రయాణం గుల్కండ్ (గులాబీ రేకుల మిశ్రమం), రోజ్ వాటర్, రోజ్ సిరప్, వెటివర్ (వట్టివేరు) సిరప్, ఉసిరికాయ క్యాండీల వంటి ఉత్పత్తులతో మొదలైందని వివరించారు. ఈ బిజినెస్ ద్వారా తనకు గులాబీ పువ్వుల సువాసన, వాటిలోని వివిధ ఉపయోగాలు తనకు బాగా అర్థమయ్యాయని చెప్పారు. 2008లో గులాబీలతో వైన్ తయారు చేయాలనే ఆలోచన తనకు వచ్చిందన్నారు. ఆ తర్వాత పరిశోధనలు, నిరంతర ప్రయోగాలు మొదలుపెట్టానని పేర్కొన్నారు. అదే సమయంలో ప్రభుత్వ అనుమతులు పొందే ప్రక్రియను కూడా ప్రారంభించానని వెల్లడించారు. అయితే గులాబీ పువ్వుల నుంచి వైన్ తయారు చేయడానికి అవసరమైన సంక్లిష్టమైన నిబంధనలు, లైసెన్సింగ్ ప్రక్రియలు పెద్ద అడ్డంకులుగా మారాయని స్పష్టం చేశారు. "ఈ కొత్త ఉత్పత్తి కోసం పాలనాపరమైన అడ్డంకులను తొలగించుకోవడానికి మాకు చాలా ఏళ్ల పట్టింది. 2020లో మా రోజ్ వైన్‌కు భారతీయ పేటెంట్ లభించింది. ఆపై 2023లో అధికారిక ఉత్పత్తి లైసెన్స్‌ను పొందాను. ఈ కాలంలో మేము ఆర్థిక ఇబ్బందులే కాకుండా, సామాజిక వ్యతిరేకతను కూడా ఎదుర్కొన్నాం. చాలామంది ఈ ప్రయోగాన్ని వదిలేయమని సలహా ఇచ్చారు. ఒక మహిళ కొత్త రంగంలోకి అడుగుపెట్టి, తన సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఎంతటి పోరాటం చేయాలో అంతా నేను చేశాను. ఈ ప్రయాణంలో నా కుమార్తె కశ్మీరా యాదవ్ నాకు ఎంతో అండగా నిలిచింది. ఆమె వైన్ తయారీ సాంకేతికతను నేర్చుకోవడానికి ఆస్ట్రేలియా కూడా వెళ్లింది. మేము సొంతంగా భూమిని కొనుగోలు చేసి అక్కడే గులాబీ మొక్కలను పెంచాం. ఇప్పుడు ఆ గులాబీలతోనే 300 వైన్ బాటిళ్లను తయారుచేశాం." అని జయశ్రీ యాదవ్ పేర్కొన్నారు.

ప్రత్యేక శిక్షణ కోసం ఆస్ట్రేలియా వెళ్లాను : కశ్మీరా యాదవ్

తన తల్లి జయశ్రీ యాదవ్ చేస్తున్న వ్యాపారాన్ని చూస్తూ తాను పెరిగానని అన్నారు కశ్మీరా యాదవ్. "గులాబీ రేకుల నుంచి వైన్ తయారు చేయాలనే ఆలోచనను నా తల్లి చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఆ తర్వాత నేను ఆ ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నాను. ప్రారంభంలో మేము ప్రభుత్వ అనుమతులు పొందడం, పేటెంట్లు దక్కించుకోవడంతో సహా అనేక అడ్డంకులను ఎదుర్కొన్నాం. ఈ పోరాటానికి 8- 10 సంవత్సరాలు పట్టింది. అత్యుత్తమ నాణ్యత గల రోజ్ వైన్‌ను తయారుచేసే కళలో నైపుణ్యం సాధించడానికి

రాష్ట్రపతి ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు ఒక సందేశం

మొదటి పేజి తరువాయి



ఇది నారీ శక్తి, నవభారత్ శక్తి, వికసిత్ భారత్‌కు పునాది అని తెలిపారు. కృష్ణా తీరాన సరస్ మేళా నిర్వహణ ఏపీకి మరింత శోభ తెచ్చిందని పేర్కొన్నారు. ఇది కేవలం మేళా కాదని 365 రోజులూ మార్కెట్ ఏర్పాటుకు అవకాశమని చెప్పారు. గ్రామీణ మహిళల ఆదాయం పెంచడం, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ఈ మేళా లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. "మహిళలను శక్తి స్వరూపులుగా చూసే పుణ్యభూమి మనదేశం. మహిళలు లబ్ధిదారులు మాత్రమే కాదు సంపద సృష్టికర్తలుగా చూస్తున్నాం. 6 కోట్ల మంది లక్షపతి దీదీలను చేయాలనే కేంద్ర ఆశయం సాధ్యమవుతుంది. డ్వాక్రా సంఘాల వద్ద రూ.28 వేల కోట్ల కార్పస్ ఉంది. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల టర్నోవర్ రూ.10 లక్షల కోట్ల స్థాయికి చేరాలి. త్వరలో 10 లక్షల మంది ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా చూడబోతున్నాం. కొత్త వ్యాపారాలకు అవకాశాలు సృష్టించాలి. నిన్నటి పొదుపు సంఘాలు నేటి వ్యాపార సంస్థలు రేపటి అంతర్జాతీయ బ్రాండ్లు కావాలి."- చంద్రబాబు ముఖ్యమంత్రి ఏపీ శక్తి, భక్తి, సంప్రదాయాలకు ప్రతిరూపం : మహిళా సాధికారతకు ప్రధాని మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను లక్షపతి దీదీలుగా మార్చడమే కాకుండా కరోడ్‌పతీలుగా అభివృద్ధి చేయడమే ప్రధాని లక్ష్యమన్నారు. ఇప్పటికే 3 కోట్ల మందిని లక్షపతి దీదీలుగా తీర్చిదిద్దామన్న కేంద్రమంత్రి 6 కోట్ల లక్షపతి దీదీలను తయారు చేయడమే సంకల్పమని చెప్పారు. ఇకపై ప్రతీ రాష్ట్రంలోనూ సరస్ మేళాను నిర్వహిస్తామని ఇందుకు విజయవాడను ప్రయోగశాలగా మారుస్తామన్నారు. మోదీ సంకల్పానికి సరస్ మేళా ప్రతిరూపం : ప్రధాని మోదీ నినాదం 'వోకల్ ఫర్ లోకల్'కు విజయవాడ జాతీయ సరస్ మేళా నిదర్శనమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. దేశ నలుమూలల నుంచి 1500 మంది మహిళలు ఉత్పత్తులు ప్రదర్శిస్తున్నారని ఈ వేదిక నారీశక్తికి ప్రతిరూపమన్నారు. మహిళలు కేవలం మార్కెట్‌కు వెళ్లే వారిగా కాకుండా మార్కెట్‌ను సృష్టించేవారిగా ఎదగాలన్నదే లక్ష్యమన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మంచి ధర రావాలని మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా.. ఇదే మా విధానం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



గ్రామీణ మహిళల నైపుణ్యాలకు, ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో వేదిక కల్పిస్తున్న జాతీయ సరస్ మేళా-2026ను విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. దసరా శరన్నవరాత్రుల వేళ ఇంద్రకీలాద్రి సాక్షిగా ఈ మేళా నిర్వహించడం నగరానికి మరింత శోభను తెచ్చిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి, ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

గ్రామాలే ఉపాధి కేంద్రాలుగా..

రాష్ట్రంలో 1.10 కోట్ల మంది సభ్యులతో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు (డ్వాక్రా) ఉన్నాయని, ఇవి ఏటా రూ.69 వేల కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. నిన్నటి పొదుపు సంఘాలు నేడు వ్యాపార సంస్థలుగా రూపాంతరం చెందుతున్నాయని, భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ మేళాలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని, ఇది కేవలం ప్రదర్శన కాదని, గ్రామీణ ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెటింగ్ అవకాశాలు కల్పించే దిశగా తొలి అడుగని పేర్కొన్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ, కొత్త వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని మహిళలకు సూచించారు.

సాంకేతికతతో ప్రపంచ మార్కెట్‌కు..

'స్వయం ఏపీ' బ్రాండ్ ఉత్పత్తులను ఈ-కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా ప్రపంచ మార్కెట్‌కు పరిచయం చేస్తామని చంద్రబాబు తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకున్నప్పుడే 'వికసిత్ భారత్' లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు. మహిళల భద్రత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూనే, వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఒక ఉపాధి కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్.. మహిళల భాగస్వామ్యం కీలకం

మొదటి పేజి తరువాయి

స్వయం సమృద్ధి సాధించారన్నారు.
ఇతరులకు ఆసరాగా మహిళలు



మహిళలు కేవలం స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, ఇతరులకు కూడా ఆసరాగా నిలుస్తున్నారని ముర్ము తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్య సాధనలో మహిళల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన, మహిళల సంకల్పం దేశంలోని ముఖ్యమంత్రులందరి ఉమ్మడి కృషి ఫలితంగా మహిళా సాధికారత ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. 2047 కంటే ముందే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదని ధీమా వ్యక్తం చేశారు.

మహిళల భాగస్వామ్యం పెరిగింది

వ్యవసాయ రంగంలో గ్రామీణ మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమైనదని రాష్ట్రపతి వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థిక, సాంకేతిక సామాజిక సాధికారత దిశగా కొత్త మార్గం లభించిందన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు, కుటుంబంలో ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడంలోనూ మహిళల భాగస్వామ్యం పెరిగిందన్నారు. భారతదేశం భిన్న భాషలు, విభిన్న సంస్కృతులు, వేర్వేరు సంప్రదాయాలు కలిగిన దేశమైనప్పటికీ అంతా ఒక్కటే అని అన్నారు.

గ్రామీణ జీవనోపాధి మిషన్‌లో మహిళలకు ప్రాధాన్యం

ప్రస్తుత గ్రామీణ ప్రాంతాల్లో 50 శాతం మంది మహిళలు రాజకీయాల్లో భాగస్వాములవుతున్నారని ద్రౌపది ముర్ము అన్నారు. ఒకప్పుడు బ్యాంకుల వద్దకు వెళ్లడానికి సంకోచించిన మహిళలు, నేడు ఎవరి సాయం లేకుండా స్వయంగా బ్యాంకులకు వెళ్లి తమ పనులను స్వతంత్రంగా చక్కబెట్టుకుంటున్నారని తెలిపారు. అంత్యోదయ సమగ్ర దృక్పథానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం తన గ్రామీణ జీవనోపాధి మిషన్‌లో మహిళలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలే గ్రామాల రూపురేఖలను మార్చే నాయకత్వాన్ని అందిస్తున్నారని చెప్పారు. భారత ప్రభుత్వం లక్షపతి దీదీ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళా సాధికారతకు ఒక ప్రత్యేకమైన వేగం, దిశానిర్దేశం అందించిందన్నారు.

నైపుణ్యాభివృద్ధిలో కొత్త అవకాశాలు..

డిజిటల్ సేవలు, పునరుత్పాదక ఇంధనం వంటి ఆధునిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతూ, వారికి నైపుణ్యాభివృద్ధిలో కొత్త అవకాశాలు లభిస్తున్నాయని ముర్ము అన్నారు. గవర్నర్‌గా ఉన్న సమయంలో అక్కడి గ్రామీణ ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందన్నారు. ఆ మహిళలు ల్యాప్‌టాప్‌లను ఉపయోగిస్తూ ఎంత పెట్టుబడి పెడుతున్నారు, ఎంత లాభం పొందుతున్నారు, భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి అనే వివరాలను స్వయంగా ల్యాప్‌టాప్‌లలో నమోదు చేసుకుంటూ పనులు చేసుకునేవారని తెలిపారు. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలని, కుటుంబంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.

లక్ష్యం నెరవేరింది- నక్సలిజం ముగిసింది

మొదటి పేజి తరువాయి



పూర్తయిన సందర్భంగా నిర్వహించిన 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా, దివ్యాంగులు, నక్సల్ బాధితులకు సాయం అందించే కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అమిత్ షా పాల్గొన్నారు. దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడం మాత్రమే సరిపోదని ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయుధాలను వదిలి జనజీవన స్రవంతిలో కలిసిన వాళ్లు తమ జీవితాన్ని పునర్నిర్మించుకోవాలని చెప్పారు. ఒకప్పుడు తుపాకీ మోతలు, బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన బస్తర్ ప్రాంతంలో శాంతి పవనాలు వీచాయని షా చెప్పారు. నక్సలిజంలో మిగిలిన ఆనవాళ్లను కూడా పూర్తిగా తుడిచిపెట్టి, బస్తర్‌ను ప్రశాంతమైన, అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్చడానికి కేంద్రం పట్టుదలతో ఉందన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఛత్తీస్‌గఢ్‌లో దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ కనీసం ప్రాథమిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. కానీ, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం మాత్రం మౌలిక వసతులు, సౌకర్యాలను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు. హింసాత్మక ప్రాంతాల్లో సాధారణ స్థితి, గిరిజన సంస్కృతిని పునరుద్ధరించడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో కలిసి కేంద్రం పలు చర్యలు తీసుకుంటున్నట్లు అమిత్ షా వివరించారు. "ఐదు దశాబ్దాల పాటు నక్సలిజం ఎంతటి విధ్వంసాన్ని సృష్టించిందో, బస్తర్‌లోని పేద ఆదివాసులను ఏ స్థాయిలో నష్టపరిచిందో ప్రపంచం మొత్తం ఈ గణాంకాల ద్వారా తెలుసుకోగలదు. ఏదైనా ఒక నిర్దోషి అయిన పౌరుడిని, వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఐఈడీ బాంబులు అమర్చి వారి చేతులు, కాళ్లు విరిస్తే అంతకంటే పెద్ద మానవ హక్కుల ఉల్లంఘన మరొకటి ఉండదు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఒక దృఢ సంకల్పం ఉంది. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని చెప్పాం. అనుకున్నట్లుగానే ఈ రోజు దేశంలో నక్సలిజం అంతమైపోయిందని చెప్పడానికి నాకు ఎంతో ఆనందంగా ఉంది. నక్సలిజం వల్ల గత ఐదు దశాబ్దాలుగా ఆ ప్రజలు పడిన వేదనను మనం అంతం చేయలేం. ఆ బాధలు ఎవరినైతే గాయపరిచాయో, వారికి మనం ఓదార్పునివ్వాలి. వారిని నిలబెట్టేందుకు ప్రయత్నం చేయాలి. వారు ఆత్మగౌరవంతో జీవించేలా తగిన ఏర్పాట్లు చేయాలి."

- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

వారికి మద్దతు ఇవ్వడమే ఈ సేవా కార్యక్రమం ముఖ్యఉద్దేశం 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం ద్వారా దాదాపు 3,600 మందికి పైగా దివ్యాంగులు లబ్ధి పొందారని అమిత్ షా పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి 7 వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఒక్క బస్తర్ లోనే 1,570 మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా నక్సలిజం కారణంగా అంగవైకల్యానికి గురైన గిరిజనులకు కృత్రిమ అవయవాలు అందిస్తుండటం పట్ల షా సంతృప్తి వ్యక్తం చేశారు. నక్సలిజం ఐదు దశాబ్దాల పాటు ఛత్తీస్‌గఢ్ ను ఎంతగా పీడించిందో అక్కడి వికలాంగుల సంఖ్యను బట్టి అంచనా వేయవచ్చునని షా పేర్కొన్నారు. నక్సలిజం వల్ల జీవితాలు ప్రభావితమైన వారికి మద్దతు ఇవ్వడమే ఈ సేవా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నొక్కి చెప్పారు. ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి నక్సలిజం పెద్ద అడ్డంకిగా ఉండేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి పేర్కొన్నారు. అయితే, ప్రధాని మోదీ నాయకత్వంలో నక్సలిజం నిర్మూలన దిశగా తీసుకుంటున్న చర్యలు రాష్ట్రానికి దక్కిన గొప్ప ప్రయోజనాల్లో ఒకటని అన్నారు. ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు.

గులాబీ రేకులతో దేశంలో మొట్టమొదటి 'రోజ్ వైన్' తయారీ- విమర్శలు, అవమానాలు ఎదురొడ్డి నిలిచిన తల్లీకూతుళ్లు

సవాళ్లు, విమర్శలు అన్నింటినీ తట్టుకుని పుణెకు చెందిన తల్లీకూతుళ్లు వ్యాపారంలో అదరగొట్టారు.

గులాబీ రేకులతో రోజ్ వైన్‌ను తయారుచేసి ప్రశంసలు అందుకున్నారు.

ప్రస్తుత కాలంలో పురుషుల కంటే మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదు. అంతరిక్ష రంగం నుంచి శాస్త్ర సాంకేతిక రంగం వరకు అన్నింట్లోనూ మగవాళ్లతో మహిళలు పోటీ పడుతున్నారు. అయితే మహారాష్ట్రలోని పుణెకు చెందిన తల్లీకూతుళ్లు ఇదే విషయాన్ని రుజువు చేసి చూపించారు. దేశంలో మొట్టమొదటి 'రోజ్ వైన్' (గులాబీ రేకులతో చేసిన వైన్) తయారుచేసి రికార్డు సృష్టించారు. అయితే ఈ విజయం వారికి అంత ఈజీగా రాలేదు. అందుకోసం ఏకంగా 12 ఏళ్ల పాటు శ్రమించారు. ఈ క్రమంలో తల్లీకూతుళ్ల విజయగాథపై 'ఈటీవీ భారత్' స్పెషల్ స్టోరీలో తెలుసుకుందాం పదండి.

300 బాటిల్స్ తయారీ

సాధారణంగా గులాబీ రేకులతో రోజ్ వాటర్, రోజ్ సిరప్ వంటి ఉత్పత్తులను తయారుచేస్తుంటారు. అయితే పుణెలోని కోత్రూడ్‌కు చెందిన జయశ

హమాలి బస్తీలో ఎస్ వి కే ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 15 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఆస్మాన్‌ఘడ్ పరిధిలోని హమాలి బస్తీలో సంస్కృతి విద్యా వికాస కేంద్రం మానస, లక్ష్మీ ప్రసన్న ట్యూషన్ సెంటర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక మహిళలు, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడారు.ఈ కార్యక్రమంలో సంస్కృతి విద్యా వికాస కేంద్రం మేనేజర్ సాయినాథ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..

నేటి యువతరానికి విద్యతో పాటు మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను విద్యార్థులకు, భావితరాలకు పరిచయం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు రాబోయే తరాలకు మన సంస్కృతిని అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ లీడర్ మల్లేష్, జోనల్ ఇన్‌ఛార్జ్‌లు శ్రవణ్ కుమార్, సుమన్, సహ కార్యవాహ ఆదిత్య, నగర సేవా ప్రముఖ్ కృష్ణ మనోహర్, త్రిజల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ వేడుకల్లో శ్రీ మల్లికార్జున భజన బృందం ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, మహిళలతో పాటు శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మంచినీటి సమస్య రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 15: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో నీటి సమస్య తీవ్రం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇప్పటికే పలు పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు మంచినీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్‌ను గొల్లపల్లి జయరాజు కోరారు.

చర్లపల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజా మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట





ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 15 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, డ్రైనేజీ, మురుగునీటి పారుదల వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలు: పెద్ద చర్లపల్లి గ్రామం,రూ45 లక్షలు,వీఆర్ కాలనీ , రూ26 లక్షలు మింట్ కాలనీ మరియు రెడ్డి కాలనీ ,రూ22 లక్షలు, బి.ఎన్. రెడ్డి నగర్ , రూ46 లక్షలు , ఈసీ నగర్, రూ49 లక్షలు,డాక్టర్స్ కాలనీ మరియు నేతాజీ నగర్,రూ49 లక్షలు,బి.ఎన్. రెడ్డి నగర్ ఫేజ్-2 , రూ49 లక్షలు,బి.ఎన్. రెడ్డి నగర్ ఫేజ్-1 , రూ49.70 లక్షలు , రైల్ విహార్ కాలనీ , ఆర్ సి సి పైపులైన్ నిర్మాణం మొత్తం ప్రతిపాదిత అభివృద్ధి పనుల నిధులు: రూ3 కోట్ల 82 లక్షల 70 వేలు.ఈ పనులు పూర్తయితే ఆయా కాలనీల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలతో పాటు మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

మఠంపల్లిలో మొబైల్ ఫోన్ల చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

- రూ.80 వేల విలువైన ఆరు స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం

- వివరాలు వెల్లడించిన హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు

మఠంపల్లి మండలం, అక్టోబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్‌జిల్లా ప్రతినిధి షేక్. అబ్దుల్ రజాక్ :

మఠంపల్లి మండల కేంద్రంలోని మొబైల్ షాపులో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రూ.80 వేల విలువైన ఆరు స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు జిల్లా దాచేపల్లికి చెందిన చక్రవర్తి అలియాస్ బాబు రాత్రివేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు తెలిపారు. నిందితుడిపై గతంలో ఎల్బీనగర్, చైతన్యపురి, కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. చోరీ చేసిన ఫోన్లలో కొత్త సిమ్ కార్డుల వినియోగం, కాల్ డేటా విశ్లేషణ ఆధారంగా పోలీసులు నిందితుడిని గుర్తించారు. మళ్లీ నేరానికి పాల్పడేందుకు మఠంపల్లికి వచ్చినట్లు సమాచారం అందడంతో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మఠంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



దసరా ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి

అంబేడ్కర్ స్టేడియంలో 55 అడుగుల రావణాసురుడి బొమ్మ ఏర్పాటు





(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 15: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి పట్టణంలోని అంబేడ్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం పరిశీలించారు. రావణ దహనం కోసం ఏర్పాటు చేస్తున్న 55 అడుగుల రావణాసురుడి బొమ్మతో పాటు బాణసంచా ప్రదర్శన స్థలాన్ని పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. స్టేడియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత 30 ఏళ్లుగా అంబేడ్కర్ స్టేడియంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బెస్త నగేష్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీహరి,కౌన్సిలర్ శ్రీకాంత్,మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం మండల వార్డు మెంబర్ల ఫోరం కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షుడిగా గోపు శ్యాంసుందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

- వార్డు మెంబర్ల డిమాండ్ల సాధనకు పోరాటం



త్రిపురారం మండలం, అక్టోబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, మండల రిపోర్టర్ గాసిరాం :

త్రిపురారం మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా గోపు శ్యాంసుందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పోగుల నాగార్జున రెడ్డి రాష్ట్ర కోఆర్డినేటర్ అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గందె సైదయ్య, ప్రధాన కార్యదర్శులుగా మేఘ్య బాల నాయక్, సింగం అంజయ్య ఎన్నికయ్యారు. వార్డు మెంబర్లకు గౌరవ వేతనం, ఆరోగ్య బీమా, ఎక్స్‌గ్రేషియా, అభివృద్ధి శిలాఫలకాలపై పేర్ల నమోదు వంటి డిమాండ్ల సాధనకు కృషి చేయాలని పోగుల నాగార్జున రెడ్డి సూచించారు.

ఎమ్మెల్యే గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు బీసీ సంక్షేమ సంఘం నాయకు లు సుధాకర్ విజయ్





కుత్బుల్లాపూర్. అక్టోబర్.15 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

ప్రజా కార్యక్రమంలో మరెన్నో అభివృద్ధి పనులు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నియోజవర్గంలో బీసీల ఓట్లు అధిక సంఖ్యలో ఉన్నాయి నియోజవర్గంలో బీసీల ఓట్లు కీలకమైనవి ప్రజలు మూడుసార్లు పట్టం కట్టిన ఎమ్మెల్యే గాంధీ కి బడుగు బలహీన వర్గాల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి ప్రజల్లో నిరంతరం కృషి చేసే వ్యక్తి ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అమలు చేసే వ్యక్తి జనం మెచ్చు నాయకుడు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన కార్యక్రమంలో విజయ్ రాజేందర్ వెంకటేష్ గోపాల్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

కూరగాయలు కొంటుండగా కుప్పకూలిన వ్యక్తి..

గుండెపోటుతో మృతి



సూర్యాపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కూరగాయలు కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు వెళ్లిన ఓ వ్యక్తి, అక్కడికక్కడే కుప్పకూలి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ హృదయ విదారక ఘటన సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం, బేతవోలు గ్రామంలో జరిగింది.బేతవోలు గ్రామానికి చెందిన బెజవాడ శ్రీనివాస్ అనే వ్యక్తి కూరగాయల కోసం స్థానిక మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ ఓ బండి వద్ద కూరగాయలు కొనుగోలు చేస్తుండగా, ఉన్నట్టుండి అస్వస్థతకు గురై బండి కింద పడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, శ్రీనివాస్‌ను బయటకు తీసి ప్రథమ చికిత్స (సీపీఆర్) చేశారు. ప్రాణం కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం హుటాహుటిన సమీపంలోని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, శ్రీనివాస్‌ను పరీక్షించిన వైద్యులు, అతను అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. శ్రీనివాస్ గుండెపోటు కారణంగా మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ విషాదకర సంఘటన మొత్తం అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయింది.

త్రిపురారం మండల వార్డు మెంబర్ల ఫోరం కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షుడిగా గోపు శ్యాంసుందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

- వార్డు మెంబర్ల డిమాండ్ల సాధనకు పోరాటం



త్రిపురారం మండలం, అక్టోబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, మండల రిపోర్టర్ గాసిరాం :

త్రిపురారం మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా గోపు శ్యాంసుందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పోగుల నాగార్జున రెడ్డి రాష్ట్ర కోఆర్డినేటర్ అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గందె సైదయ్య, ప్రధాన కార్యదర్శులుగా మేఘ్య బాల నాయక్, సింగం అంజయ్య ఎన్నికయ్యారు. వార్డు మెంబర్లకు గౌరవ వేతనం, ఆరోగ్య బీమా, ఎక్స్‌గ్రేషియా, అభివృద్ధి శిలాఫలకాలపై పేర్ల నమోదు వంటి డిమాండ్ల సాధనకు కృషి చేయాలని పోగుల నాగార్జున రెడ్డి సూచించారు.

జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా పోతుల జ్ఞానయ్య

- కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు



హుజూర్‌నగర్ మండలం, అక్టోబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్,జిల్లా ప్రతినిధి షేక్. అబ్దుల్ రజాక్ :

సూర్యాపేట జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా హుజూర్‌నగర్‌కు చెందిన పోతుల జ్ఞానయ్య నియమితులయ్యారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞానయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

మఠంపల్లిలో భూ వివాదంపై పోలీసుల చర్యలు

- గొడవకు పాల్పడిన నలుగురిపై బైండోవర్

- మళ్లీ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

మఠంపల్లి మండలం, అక్టోబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్,జిల్లా ప్రతినిధి షేక్. అబ్దుల్ రజాక్ :

మఠంపల్లి మండలం గుర్రంపోడు తండాలో భూ వివాదం నేపథ్యంలో రెండు కుటుంబాల మధ్య గొడవ జరగడంతో పోలీసులు చర్యలు చేపట్టారు. హుజూర్‌నగర్ సీఐ ఆదేశాల మేరకు ఇరువర్గాలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. గొడవకు సంబంధించి కేతావత్ మోహన్, కేతావత్ చందు, రమావత్ నాగు, కేతావత్ హతిరామ్‌లను మఠంపల్లి ఎమ్మార్వో సమక్షంలో ఒక్కొక్కరిని రూ.5 లక్షల సొంత పూచీకత్తుతో ఏడాది పాటు బైండోవర్ చేశారు. ఈ కాలంలో మళ్లీ గొడవలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి. ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

చామలేడులో దేవీ నవరాత్రుల ఉత్సవాలు



(గుర్రంపోడు 0ఐు - 15 ప్రజా న్యూస్ రిపోర్టర్ దోటి.శ్రీను)

దేవీ నవరాత్రి ఉత్సవాలలోభాగంగా ఐదవ రోజు లలితాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పూజారి కొప్పోజు నాగరాజు ఆధ్వర్యంలో కుంకుమ పూజ అమ్మవారికి అభిషేకము పూజ అనంతరము అమ్మవారికి మహిళా భక్తులు వడీ బియ్యం సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు దుర్గామాత మాలధారణ వేసిన స్వాములు పగడాల ప్రవీను ధోటి.సిద్దు రుద్రాక్ష మహేష్ సంగెం క0త్రి ఇతర స్వాములు పాల్గొన్నారు.

జిల్లేడుపాడులో జనసేనలో చేరిన 40 కుటుంబాలు

యనమల కృష్ణుడు సమక్షంలో పార్టీలో చేరికలు





తుని, అక్టోబర్ 15 ప్రజా న్యూస్ నెట్వర్క్:

తుని మండలం హంసవరం పంచాయతీ శివారు జిల్లేడుపాడు గ్రామంలో జనసేన పార్టీలోకి 40 కుటుంబాలు చేరాయి. జనసేన పార్టీ నాయకుడు యనమల కృష్ణుడు సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క వీరబాబు, నీలపు వెంకటరమణ రెడ్డి, నీలపు సూరిబాబు రెడ్డి, ఉప్పాడ సూరెడ్డి, కట్టుమర్రి అప్పలకొండ, కుందురు లోవరాజు, ఇ. సాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పార్టీలో చేరిన కుటుంబాలకు యనమల కృష్ణుడు జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ జనసేన పార్టీ స్థానిక సంస్థల కమిటీ సమన్వయకర్త పోల్నాటి శేషగిరిరావు, మాజీ సర్పంచ్ గాది వరహాలు బాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బొప్పన రాంబాబు, మాసా ప్రకాష్ రావు, పేకేటి హరికృష్ణ, నరిసే నాగేశ్వరావు, వెన్నా బాబులు, కృష్ణాపురం శ్రీధర్ పాల్గొన్నారు. జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు కూడా హాజరయ్యారు.

జీవో నంబర్ 6ను పరిశ్రమల యాజమాన్యాలు వెంటనే అమలు చేయాలి

దసరాలోపు కార్మికులందరికీ చట్ట ప్రకారం బోనస్ చెల్లించాలి

కనీస వేతనాన్ని రూ.42 వేలకు పెంచాలి

: సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 15: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల జీవో నంబర్ 6ను జిల్లాలోని అన్ని పరిశ్రమల యాజమాన్యాలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డాక్టర్ ఆక్రాయిడ్ ఫార్ములా ప్రకారం కార్మికులకు కనీస వేతనాన్ని నెలకు రూ.42 వేలకు పెంచాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం సీఐటీయూ సదాశివపేట క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప మందిరం నుంచి మోమిన్‌పేట రోడ్డు వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీరం మల్లేశం మాట్లాడుతూ.. అనేక పరిశ్రమల్లో కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన జీవో నంబర్ 6 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత పరిశ్రమల యాజమాన్యాలపై ఉందన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో కనీస వేతనాలను నిర్ణయించాలని కోరారు. అనేక పరిశ్రమల్లో కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లించకుండా యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. దసరా పండుగలోపు కార్మికులందరికీ చట్ట ప్రకారం బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కనీస వేతనాల జీవో నంబర్ 6 శాస్త్రీయంగా లేదని, కార్మికుల జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని వేతనాలను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి. ప్రవీణ్ కుమార్, సీఐటీయూ నాయకులు నీలం మల్లేశం, శ్రీనివాస్, జి. శ్రీనివాస్, నర్సింగ్ రావు,



శేఖర్, నాగరాజు, రవి, మూర్తి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై దాడి ప్రజాస్వామ్యంపై దాడే

- రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి

- మండల నూతన అధ్యక్షుడిగా న్యాయవాది గడ్డం సంజీవ్ కుమార్ ఎన్నిక





ఎల్కతుర్తి అక్టోబర్ 15 ప్రజా న్యూస్ నెట్వర్క్, రిపోర్టర్ బొంకూరి కార్తీక్:

భారత రాజ్యాంగంపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేనని రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన మండల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డ్యాగల సారయ్య మేకల వీరన్న యాదవ్ చెప్పాల ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా బలహీనపరిచేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసి మతతత్వ భావజాలాన్ని ప్రోత్సహిస్తూ నియంతృత్వ పాలనకు దారితీసే విధానాలను ప్రజలు అప్రమత్తంగా గమనించాలని అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమానత్వం స్వేచ్ఛ న్యాయం సౌభ్రాతృత్వం వంటి గొప్ప విలువలను అందించిందని పేర్కొన్నారు. కులం మతం ప్రాంతం భాష అనే భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు పౌరుల గౌరవప్రదమైన జీవితానికి భరోసా కల్పిస్తాయని ప్రాథమిక విధులు దేశ సమగ్రతను ఐక్యతను కాపాడాలని గుర్తుచేస్తాయని అన్నారు.

భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం మాత్రమే కాదని కోట్లాది ప్రజల హక్కులకు ఆశలకు ఆకాంక్షలకు ప్రతిరూపమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలను చైతన్యపరచడం ప్రతి ప్రజాస్వామ్యవాది బాధ్యత అని స్పష్టం చేశారు.

అనంతరం రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు న్యాయవాది గడ్డం సంజీవ్ కుమార్ ప్రధాన కార్యదర్శి పర్లపల్లి పృథ్వీరాజ్ మండల కోఆర్డినేటర్ సాతూరి రాజమౌళి మండల ఉపాధ్యక్షులుగా అంబాల స్వామి జూపాక శీను నిమ్మల మనోహర్ ఆరెపల్లి రాజయ్య పాటి భగవాన్ గౌడ్ కార్యదర్శి బొంకురి కార్తీక్ సభ్యులు పెండ్యాల సుదర్శన్ మేకల రవీందర్ లను ఎన్నుకున్నారు. అనంతరము నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య విలువల ప్రచారం ప్రజల్లో చైతన్యం కల్పించడం వంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాతూరి చంద్రమౌళి చదిరం నాగేశ్వర్ సాతూరి ప్రసాద్ మారపాక అనిల్ కుమార్ కట్కూరి రాజేందర్ జూపాక జడ్సన్ బొంకురి రవీందర్ రేణికుంట్ల సాంబయ్య మంకయ్య అడ్డూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి జానారెడ్డి

- కాంగ్రెస్ నాయకులతో సమావేశమైన కుందూరు జానారెడ్డి

- కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ నాయకులు



త్రిపురారం మండలం, అక్టోబర్ 15,
ప్రజా న్యూస్ నెట్‌వర్క్, మండల రిపోర్టర్ గాసిరాం:

త్రిపురారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అలంపల్లి జానయ్య, మాజీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆవిరెండ్ల వీరయ్య, మాజీ ఎంపీటీసీ అంబటి రాము, మండల యూత్ అధ్యక్షుడు దానవత్ రవినాయక్, రూప్లతండా ఉపసర్పంచ్ దానవత్ మంగాత్త నాయక్‌తో పాటు సత్యనారాయణ, రాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

పది బ్లాక్ స్పాట్లలో ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటు

వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి..

సీఐ చరమంద రాజు సూచన



హుజూర్‌నగర్ మండలం, అక్టోబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్,జిల్లా ప్రతినిధి షేక్. అబ్దుల్ రజాక్ ::

హుజూర్‌నగర్ పోలీస్ సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు సీఐ చరమంద రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న పది బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లోనూ బోర్డులు కనిపించేలా రేడియం స్టిక్కర్లు అమర్చారు. నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలోని చిల్లేపల్లి నుంచి పెద్దకాలువ వరకు, హుజూర్‌నగర్ నుంచి పెద్దకాలువ బ్రిడ్జి మీదుగా మట్టపల్లి దేవస్థానానికి వెళ్లే మార్గాల్లో ఈ బోర్డులు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. వాహనదారులు అతివేగాన్ని తగ్గించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహదారి భద్రతకు ప్రాధాన్యమిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

బీజేపీ లో బారి చేరికలు

- కాషాయ కండువలు కప్పి స్వాగతించిన ఎంపీ ఈటల రాజేందర్

- ఆడలేక మద్దెల ఓడు అన్నట్టు ఉంది కాంగ్రెస్ వ్యవహారం. ఎంపీ శ్రీ ఈటల రాజేందర్







హైదరాబాద్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 15 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం మల్లంపేట, బౌరంపేట గ్రామాలకు చెందిన పలు పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపికి మద్దతిస్తామని ముందుకు వచ్చిన మీ అందరికీ హృదయపూర్వక అభినందనలు.మోదీ గారు భారత జాతీ గౌరవాన్ని పెంచారు, దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని మీరందరు పార్టీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉంది.దిల్లీలో కాంగ్రెస్ పార్టీ రణగొణ ధ్వనులు చేస్తుంది వారి గెలిస్తేనేమో ఈవీఎంలు, పనిచేస్తున్నట్లు,ఎన్నికలు పనిచేసినట్టు, ఓడిపోతే మాత్రం ఈవీఎంలు ట్యాంపర్ చేసినట్టు, దొంగ ఈసీ అని ఆరోపణలు చేస్తున్నారు ఎన్నికల కమిషన్ బిజెపి మాత్రమే గెలవాలని అనుకుంటే కేరళలో కాంగ్రెస్ గెలవదు, తమిళనాడులో విజయ్ గెలిచే ఆస్కారం లేదు. కర్ణాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది. కాంగ్రెస్ నాయకులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. అని అన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వలేదు. 4000 పెన్షన్ లేదు. విద్యార్థులకు స్కూటీలు ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటాయే తప్ప పనులు చేయడం లేదు.అబద్ధాలు చెప్పే నాయకులను నమ్ముతారని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు కానీ వచ్చే ఎన్నికల్లో కర్ర కాల్చి వాత పెట్టడం ఖాయం.ఈ రాష్ట్రంలో అప్పుల బాధలు పోవాలన్న, ఉద్యోగాలు రావాలన్నా, ప్రజలు సంతోషంగా ఉండాలన్న రావాల్సింది భారతీయ జనతా పార్టీ అని ప్రజలు భావిస్తున్నారు.కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి, భారతీయ జనతా పార్టీని గెలిపించుకుంటే గుజరాత్ లాగా అభివృద్ధి చేసుకుందాము. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం ఉంటుంది అని ఈటల రాజేందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జేకే శేఖర్ యాదవ్,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, ఆంజనేయులు, బాచుపల్లి డివిజన్ అధ్యక్షురాలు మరియు మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి , సీనియర్ నాయకులు పి. శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు గారిగే శేఖర్,సీనియర్ నాయకులు సుమన్,వేణుగోపాల్ ,సాయి ప్రతాప్, పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పార్టీలో చేరిన నూతన సభ్యులు: రంజిత్ కుమార్, సుభాష్ కుమార్, అఖిలేష్, అజయ్, మోహన్, పంతు, బీరమణి, రాకేష్, ఉదయ, బిందు, సోనూ యాదవ్, అనిరుధ్, హరేంద్ర కుమార్, శివం కుమార్, ధారంవీర్ కుమార్, విక్రమ్ కుమార్, నీలం దేవి, రామ్ దేవి, ఆరతి దేవి, శారిమల దేవి.

దుర్గామాత నవరాత్రి ఉత్సవా కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారి దర్శనం చేసుకున్న

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కుత్బుల్లాపూర్. అక్టోబర్.15(ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

కూకట్ పల్లి నియోజకవర్గం కైతలాపూర్ డివిజన్ ఆంజనేయులు నగర్ కాలనీ వద్ద దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా నాయకులు రవి మాట్లాడుతూ, దుర్గామాత అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు...

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..

కీలక ప్రకటన చేసిన పీయూష్ గోయల్



భారత్–అమెరికా మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పురోగతి లభించింది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ట్రేడ్ డీల్‌లో మొదటి దశ ఖరారైందని, ప్రస్తుతం ఇది న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్టింగ్) దశలో ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను పంచుకున్నారు. "అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి తొలి విడత చర్చలు ఫలప్రదమయ్యాయి. ప్రస్తుతం దీనికి తుది మెరుగులు దిద్దుతున్నాం. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత, మన పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా ఈ ఒప్పందాన్ని అమలు చేస్తాం" అని పీయూష్ గోయల్ వివరించారు. ఇదే విషయంపై వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ స్పందిస్తూ, చర్చలు సానుకూల దిశలో సాగుతున్నాయని, వీలైనంత త్వరగా ఒప్పందం కొలిక్కి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలో టారిఫ్ విధానంపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం ఈ ఒప్పందంపై ఆశాభావం వ్యక్తం చేశారు. చర్చలు తుది దశకు (ల్యాండింగ్ పాయింట్) చేరుకుంటున్నాయని, ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌కు దక్కే అదనపు ప్రయోజనాలే కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) జేమీసన్ గ్రీర్ ఇటీవల మాట్లాడుతూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఇరు దేశాలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నప్పటికీ, ఇది వెంటనే కార్యరూపం దాల్చే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. ఇంకా పరిష్కారం కాని కొన్ని అంశాలపై ఇరు దేశాల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. టారిఫ్ సమస్యలు, ఇతర అడ్డంకులను తొలగించి, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో 2025 ప్రారంభం నుంచి భారత్, అమెరికా మధ్య ఈ చర్చలు సాగుతున్నాయి. గతంలో అమెరికా విధించిన సుంకాలు, హెచ్1బీ వీసా ఫీజుల పెంపు, గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్‌పై ఆంక్షల వంటి పరిణామాలు ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపిన నేపథ్యంలో, తాజా పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

ధరల పెంపు కంటే కొత్త సేవలపైనే దృష్టి..

- ఐపీఓ ముందు ఆకాశ్ అంబానీ కీలక ప్రకటన

దేశంలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతున్న జియో ప్లాట్‌ఫామ్స్ తన భవిష్యత్ వ్యూహాలపై కీలక ప్రకటన చేసింది. కేవలం మొబైల్ టారిఫ్ ధరలు పెంపు ద్వారానే కాకుండా, వినియోగదారులకు వినూత్న సేవలను చేరువ చేయడం ద్వారా ఆదాయాన్ని వృద్ధి చేసుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ స్పష్టం చేశారు. అయితే, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ధరల పెంపు అనేది ఎప్పుడూ ఒక ప్రత్యామ్నాయంగా ఉంటుందని ఆయన పరోక్షంగా సంకేతాలిచ్చారు.గురువారం ముంబైలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆకాశ్ అంబానీ కంపెనీ వృద్ధి ప్రణాళికలను వివరించారు. "టెలికాం రంగంలో టారిఫ్ ధరల పెంపు అనేది ఎప్పుడూ అందుబాటులో ఉండే ఒక అవకాశం. పరిస్థితులను బట్టి దానిపై నిర్ణయాలు ఉంటాయి. అయితే, రిలయన్స్ జియో వ్యూహం కేవలం డేటా ధరలపైనే ఆధారపడి ఉండదు. వినియోగదారులకు అదనపు విలువ కలిగిన సేవలను అందించి, తద్వారా రాబడిని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని ఆయన వెల్లడించారు.టారిఫ్ పెంపు ఎప్పుడు ఉండవచ్చు అన్న ప్రశ్నకు ఆయన స్పష్టమైన గడువు ఏదీ ప్రకటించనప్పటికీ, ధరల సర్దుబాటుకు తగిన ఆస్కారం ఉందని అంగీకరించారు. "ప్రస్తుతం దేశ తలసరి ఆదాయంలో టెలికాం సేవలకు వినియోగదారులు వెచ్చిస్తున్న ఖర్చు 1 శాతం కంటే తక్కువగానే ఉంది. 2016లో జియో అరంగేట్రం చేసిన నాటితో పోలిస్తే ఈ వ్యయం దాదాపు సగానికి తగ్గింది" అని ఆయన గుర్తుచేశారు. ఇది భవిష్యత్తులో ధరల పెంపునకు సంకేతంగా మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.ప్రస్తుతం టెలికం రంగంలో సగటున



ఒక జీబీ డేటాకు రూ. 7.5 వసూలు చేస్తుండగా, జియో మాత్రం రూ. 4.9 మాత్రమే వసూలు చేస్తోందని ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు.

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా..

ఇదే మా విధానం

: సీఎం చంద్రబాబు

మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, సంపద సృష్టికర్తలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, గ్రామీణ మహిళల నైపుణ్యాలకు, ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో వేదిక కల్పిస్తున్న జాతీయ సరస్ మేళా–2026ను విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. దసరా శరన్నవరాత్రుల వేళ ఇంద్రకీలాద్రి సాక్షిగా ఈ మేళా నిర్వహించడం నగరానికి మరింత శోభను తెచ్చిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి, ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

గ్రామాలే ఉపాధి కేంద్రాలుగా..

రాష్ట్రంలో 1.10 కోట్ల మంది సభ్యులతో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు (డ్వాక్రా) ఉన్నాయని, ఇవి ఏటా రూ.69 వేల కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. నిన్నటి పొదుపు సంఘాలు నేడు వ్యాపార సంస్థలుగా రూపాంతరం చెందుతున్నాయని, భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ మేళాలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని, ఇది కేవలం ప్రదర్శన కాదని, గ్రామీణ ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెటింగ్ అవకాశాలు కల్పించే దిశగా తొలి అడుగని పేర్కొన్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ, కొత్త వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని మహిళలకు సూచించారు.

సాంకేతికతతో ప్రపంచ మార్కెట్‌కు..

'స్వయం ఏపీ' బ్రాండ్ ఉత్పత్తులను ఈ–కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా ప్రపంచ మార్కెట్‌కు



పరిచయం చేస్తామని చంద్రబాబు తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకున్నప్పుడే 'వికసిత్ భారత్' లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు. మహిళల భద్రత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూనే, వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఒక ఉపాధి కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి నాటికి ఎల్‌నినో ప్రభావం తీవ్ర స్థాయికి

: తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు



తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం ప్రస్తుతం తీవ్రంగా ఉందని, 2027 ఫిబ్రవరి నాటికి అది గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలపై గణనీయమైన ప్రభావం పడిందని, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగాయని చెప్పారు.సంగారెడ్డి జిల్లాలోని సింగూరు జలాశయాన్ని గురువారం సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తాగునీటి లభ్యత, సాగులో ఉన్న పంటల పరిస్థితిని అంచనా వేయడానికి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టినట్లు వివరించారు. ప్రస్తుత పరిస్థితులపై గురువారం సాయంత్రం జరిగే మంత్రివర్గ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. రానున్న 15 నుంచి 20 రోజులు పంటలకు అత్యంత కీలకమని సీఎస్ పేర్కొన్నారు. పంటలను కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడంతో విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నీరు అందుబాటులో ఉండకపోవచ్చని తెలిపారు. అందువల్ల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ప్రతి జిల్లాకు నోడల్ అధికారులను నియమిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో విద్యుత్, వ్యవసాయ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వ్యవసాయ అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు.సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని సీఎస్ సూచించారు. హైదరాబాద్‌తో పాటు సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా రూపొందించిన ప్రణాళికలను సమర్థంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రాబోయే 15 రోజుల నీటి లభ్యతను అంచనా వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాతావరణ మార్పులు పంటలపై చూపే ప్రభావాన్ని వ్యవసాయ, విద్యుత్, సాగునీటి శాఖలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులు, స్థానిక ప్రజలను కలిసి వారి అవసరాలను తెలుసుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.